Translation of Dr. Rahi Masoom Reza's " హం తో హై పర్దేశ్ మే, దేశ్ మే నికలా హోగా చాంద్ "

ఏ దేశానో నేనుంటే
మా దేశంలో జాబిలోచ్చింది
ఇంటిలో రాతిరి గగనపు తెరపై
ఎంతో వ్యథతో జాబిలీ...... ఏ దేశానో

ఏ కన్నుల్లో కాటుకలా
పారిందో ఒక రాతిరి
ఆ కన్నుల్లో అశ్రు బిందువై
జారుంటుంది జాబిలీ......... ఏ దేశానో

రాతి రెగరేసెను ఒక గాలిపటం
అది రెపరెపలాడి తెంచగ దారం
మా ఎదురింటి మావి కొమ్మలో
మెల్లగ ప్రాకి ఇరికుంటుంది జాబిలీ..... ఏ దేశానో

జాబిలి లేని ప్రతి రాతిరి మదిలో
ఒక యుగమై గడిచింది
మరి నన్ను గానని వెతలో ఎంత
బెంగ పడిందో జాబిలీ.......... ఏ దేశానో

భావన